# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

శనివారం । 2 । నవంబర్ । 2024 పేజీలు: 6


## దీపం -2 పథకాన్ని గాజువాకలో ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం, నవంబర్ 1 మనం న్యూస్: సూపర్ సిక్స్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దీపం -2 పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ జిల్లా స్థాయి కార్యక్రమం గాజువాక మండల పరిధిలోని కణితి మార్కెట్ రోడ్లో శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, సివిల్ సప్లై అధికారి భాస్కర రావు, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో లబ్దిదారులు పాల్గొన్నారు.



### ఇచ్చిన మాట ప్రకారం

# ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

**పాయకరావుపేటలో పథకం ప్రారంభించిన హెూం మంత్రి అనిత**

విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో, అనకాపల్లి, నవంబర్ 1 మనం న్యూస్: పాయకరావుపేట పట్టణంలో పంచాయితీ రాజ్ ప్రభుత్వ గెస్ట్ హౌస్ వద్ద ఏడాది మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీని హెూం మంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం అని తెలిపారు. ప్రధాని మోదీ, సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. గత ఐదు సంవత్సరాలగా గ్యాస్ స్టవ్ వెలిగించాలి అంటే మహిళలు భయపడేవారు. గతంలో గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు అని పేర్కొన్నారు. అప్పటిలో మహిళల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు దీపం పథకం ప్రవేశపెట్టారు అని తెలిపారు. ఇప్పుడు మరల దీపం-2 పథకం ప్రవేశపెట్టి, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అని తెలిపారు. రాష్ట్ర ఖజనాలో ప్రస్తుతం డబ్బులు ..మిగతా 2లో

### జెట్ స్పీడ్‌లో

# ఆంధ్రా అభివృద్ధి

**తరలిపోయిన పెట్టుబడులు తిరిగి వస్తున్నాయ్**

**భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం, నవంబర్ 1 మనం న్యూస్‌బీబి అయిదేళ్ల వైసీపీ పాలనలో కుదేలైన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు అయిదు నెలల్లో జెట్ స్పీడ్ లో అభివృద్ధి దిశగా తీసుకు వెళ్తున్నారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. శుక్రవారం ఎం.వి.పి. కాలనీలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ రైల్వే జోన్ కు వచ్చే నెలలో శంకుస్థాపన జరగనుందని, గత ప్రభుత్వ హయాంలో రైల్వే జోన్ కార్యాలయానికి కనీసం స్థలాన్ని సైతం కేటాయించలేదని విమర్శించారు. ఎప్పుడూ లేని విధంగా రాష్ట్రంలో రూ.75 వేల కోట్లతో రైల్వే పనులు జరుగుతున్నాయని, అమరావతి పనుల కోసం మొదటిదశలో రూ.28,250 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. పోలవరాన్ని రెండేళ్లలో పూర్తి చేసేలా చంద్రబాబు ప్రణాళిక రూపొందించారని చెప్పారు. జగన్ వల్ల రాష్ట్రం నుంచి తరలిపోయిన లులు గ్రూప్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ వంటి అనేక పెట్టుబడులు తిరిగి వస్తున్నాయన్నారు.

**భోగాపురం ఎయిర్ పోర్టుకు సమాంతర రోడ్లు, ఫ్లయ్ ఓవర్లు**

2026 జూన్ నుంచి అందుబాటులోకి రానున్న భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్లు, ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జిలు సమాంతరంగా నిర్మించాల్సి ఉందని గంటా తెలిపారు. ఈ విషయాన్ని శనివారం నగరానికి రానున్న సీఎం చంద్రబాబు నాయుడు, మున్సిపల్ మంత్రి పి.నారాయణ దృష్టికి తీసుకు వెళతానని చెప్పారు. మెట్రో ..మిగతా 2లో

# టీ తయారు చేసిన చంద్రబాబు

**శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నియోజకవర్గంలో ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించిన సీఎం**



విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో (విజయనగరం) నవంబర్ 1 మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి జిల్లా పర్యటనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. శనివారం ఉదయం 11 గంటలకు సీఎం జిల్లాకు రానున్నారు. గజపతినగరం మండలం పురిటిపెంట వద్ద రహదారి మరమ్మతు పనులను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. గంగచోళ్లపెంట గ్రామం వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. అక్కడే వివిధ ..మిగతా 2లో




# ముఖ్యమంత్రి విజయనగరం పర్యటనకు సర్వం సిద్ధం

**ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంబేద్కర్**

2



## ఇచ్చిన మాట ప్రకారం ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

మొదటి పేజీ తరువాయి...

జీరో గణాంకాలను వెల్లడించారు. త్వరలో పాయకరావుపేటలో అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తాం అని తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో తాము వేసిన రోడ్లు తప్ప ఒక్క రోడ్డు వేయలేదన్నారు. త్వరలో పాయకరావుపేటలో డబుల్ రోడ్డు వేస్తాం అని తెలిపారు. పాయకరావుపేటకు ఒక గుర్తింపు తీసుకొస్తామని, వైసిపి పాలనలో గ్రామ సర్పంచ్ లకు చేతులకు సంకేళ్ళు వేశారని విమర్శించారు. ఏన్డీయే ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందు తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తప్పు చెస్తే-ఉపేక్షించేంది లేదన్నారు. ఎవ్వరైనా అధికారులు అవినీతి చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటాం అని మంత్రి అనిత హెచ్చరించారు.

## దీపావళి కానుకగా మహిళలకు దీపం - 2 పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్

**ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి**




దేవీపట్నం నవంబర్ 1 (మనం న్యూస్ ): రంపచోడవరం మండలం, రంపచోడవరం ఎంపిడివో కార్యాలయం లో జరిగిన దీపం - 2 పథకం ద్వారా బుక్ చేసుకున్న వారికి ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ సింహాచలం చేతుల మీదుగా లబ్ధిదారులకు గ్యాస్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి గారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సిఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని శిరీష దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం మండల ప్రజా ప్రతినిధులు, టిడిపి మండల అధ్యక్షులు సురేష్ బాబు, మాజీ మండల అధ్యక్షులు అడబాల బాపిరాజు, జనసేన పార్టీ అధ్యక్షులు పాపోలు శ్రీనివాస్ రావు, మహిళా నాయకురాలు వై నిరంజనీ దేవి, మైనారిటీ నాయకులు ఇబ్రహీం, రమణ, శేషు, అప్పాజీ,అబ్బులు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# జెట్ స్పీడ్‌లో ఆంధ్రా అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి...

నిర్మాణ ప్రతిపాదనలు కూడా ఆ సమయానికి ఒక కొలిక్కి తేవాల్సిన అవసరం ఉందన్నారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషితో విశాఖలో 10 వేల మందికి ఉపాధి కలిగించేలా టీసీఎస్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తుందని చెప్పారు. రూ.70 వేల కోట్లతో 73 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నక్కపల్లి సమీపంలోని రాజయ్యపేటలో ఆర్సెలాల్ మిట్టల్, నిప్పన్ స్టీల్స్ (జపాన్) సంయుక్త భాగస్వామ్యంలో నిర్మించనున్న స్టీల్ ప్లాంట్ మొదటిదశ 2029 కి పూర్తవుతుందని, ఈ ప్లాంట్ 20 వేల మందికి ఉపాధి కలిగించనుందని తెలిపారు. ఇవన్నీ అందుబాటులోకి వస్తే విశాఖపట్నం ముఖచిత్రం మారిపోతుందని తెలిపాను.

### కేసుల్లో పూలన్ దేవి లాంటి వారితో పోటీ పడుతున్న జగన్

47 కేసులతో పూలన్ దేవి లాంటి వారితో జగన్మోహన్ రెడ్డి పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి సీఎం కాకముందు ముందు 2004లో కేవలం రూ.10 లక్షల ఐటీ రిటర్న్ లు వేసిన జగన్ 2009 నాటికి రూ.379 కోట్ల రిటర్న్ దాఖలు చేసే స్థాయికి ఏవిధంగా వెళ్లారని నిలదీశారు. రూ.500 కోట్లు ఖర్చు చేసి తన సొంత అవసరాలకు తప్ప వేరే దానికి వాడే అవకాశం లేకుండా రుషికొండ ప్యాలెస్ ను డిజైన్ చేసుకున్నారని ధ్వజమెత్తారు. రుషికొండ ప్యాలెస్ దేనికి వాడాలనేది ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పారు.

### జగన్ కు రాజకీయ పార్టీ నడిపే అర్హత లేదు

ఆస్తుల కోసం తల్లి, చెల్లిపై కోర్టులో కేసులు వేసిన జగన్మోహన్ రెడ్డి నైజం తల్లి వై.ఎస్.విజయమ్మ లేఖతో బహిర్గతమైందని తెలిపారు. రాజకీయంగా విభేదించిందనే అక్కసుతో, అంతకు ముందు రాసిచ్చిన గిఫ్ట్ డీడ్ రద్దు చేస్తానని చెల్లిని బెదిరించడం



జగన్ దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. శుభలేఖ ఇవ్వడానికి షర్మిల పసుపు చీర కట్టుకుని వెళ్లడంపై వైసీపీ నేతల వ్యాఖ్యలు శోచనీయమని తెలిపారు. వైసీపీ పూర్తిగా మునిగిపోయిన పడవ అని, బాలినేని, మోపిదేవి వంటి సీనియర్ నాయకులు ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేయడమే తార్కాణమని చెప్పారు. స్టీల్ ప్లాంట్ ను లాభాల బాటలో నడిపించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. జనసేన భీమిలి ఇంచార్జీ పంచకర్ల సందీప్, టీడీపీ నాయకులు కోరాడ రాజబాబు, కార్పొరేటర్లు పి.వి.నరసింహం, నొడగల అప్పారావు, రామవరం సర్పంచ్ రాజు, జనసేన నాయకుడు శాఖారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# టీ తయారు చేసిన చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి...

శాఖల అధికారులతో సీఎం సమీక్షించను న్నారు. అనంతరం మీడియా సమావేశంలో పాల్గొంటారు. పాట్ హోల్ ఫ్రీ రహదారులే లక్ష్యంగా సుమారు 826 కోట్ల రూపాయలతో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న రహదారుల మరమ్మతు పనులను ముఖ్యమంత్రి ఇక్కడి నుంచే ప్రారంభించ నున్నారు. ఈ పనుల నిర్వహణలో ఆయన స్వయం గా పాల్గొంటారు. దీనిలో భాగంగా గజపతినగరం నుంచి మెంటాడ రహదారిలో సుమారు 6 కిలో మీటర్ల మేర రూ.37 లక్షలతో ఈ రహదారి పనులు చేపడతారు. జిల్లాలో మొత్తం 80 కిలోమీటర్ల మేర 73 పనులకు గానూ రూ.10.5 కోట్లతో చేస్తారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. బందోబస్తుపై జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తో చర్చించారు. హెలి ప్యాడ్ ను పరిశీలించారు. సిఎం సమీక్షా సమావేశాన్ని నిర్వహించే సమావేశ మందిరంలో ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. కాన్వాయ్



ట్రైయిల్ రన్ నిర్వహించారు. ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో డి.ఆర్.డి.ఏ. పిడి ఎ.కళ్యాణ చక్రవర్తి, సిపివో పి.బాలాజి, ఆర్ అండ్ బి ఎస్.ఈ. బి.కాంతిమతి, జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# ఫ్రీడం కప్ క్రికెట్ టోర్నీ ప్రారంభించిన గంటా రవితేజ

భీమునిపట్నం, నవంబర్ 1, మనం న్యూస్: అసోసియేషన్ ఆఫ్ భీమిలీ క్రికెటర్స్: (ఏ.బి.సి) ఆధ్వర్యంలో జరుగుచున్న ఫ్రీడం కప్ క్రికెట్ టోర్నమెంట్ ను నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు ఫ్రీడమ్ కప్ గౌరవ అధ్యక్షులు గంటా రవితేజ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్





ను దాదిరెడ్డి శైలేంద్ర రెడ్డి 1996 లో ఏ.బి.సి గా ఏర్పాటు చేయగా దీనికి ప్రముఖ వైద్యులు దాదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఫౌండర్ గా వ్యవహరిస్తూ వారి తల్లితండ్రుల జ్ఞాపకార్థం వారి ఆర్థిక సహకారంతో ప్రతి సంవత్సరం ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని అన్నారు. సుధాకర్ రెడ్డి అనంతరం వారి కుమారుడు శైలేంద్ర రెడ్డి ఈ టోర్నమెంట్ కొనసాగించడం గర్వకారణం అని అన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను క్రీడా స్ఫూర్తి గా తీసుకోవాలని అన్నారు. ఎబిసి కార్యదర్శి గొలగాని నరేంద్ర మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ అనంతరం 1,2,3,4 వార్డులలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో 6,7,8 తరగతులు చదువుతున్న విద్యార్థులకు వచ్చే ఏడాది నుండి జూనియర్స్ టోర్నీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబిసి అధ్యక్షులు కే. శ్రీనివాస్, జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్నవాణి, 2వార్డు కార్పొరేటర్ గాడు చిన్నికుమారిలక్ష్మి, గంటా నూకరాజు, అక్కరమాని రామునాయుడు, గాడు అప్పలనాయుడు, జీవన్, కంటుబుక్త రామానాయుడు, కనకల అప్పల నాయుడు, షేక్ అన్వర్, కాసరపు ఎల్లాజీ, గరే సదానంద, ఏబిసి సహాయ కార్యదర్శి అడిదం అంజనీ కుమార్, ఏబిసి సభ్యులు పాల్గొన్నారు.



# వైద్యానికి సుందరమ్మ రామన్న చెట్టి వెల్ఫేర్ ట్రస్ట్ ఆర్థిక సాయం

భీమునిపట్నం, నవంబర్ 1, మనం న్యూస్: పుట్టిన దగ్గర నుండి తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న స్థానిక బోయవీధి కి చెందిన ఫోటోగ్రాఫర్ మద్దిల శ్రీనివాస్ కుమార్తె రాణి (21) కి సుందరమ్మ రామన్న చెట్టి వెల్ఫేర్ ట్రస్ట్ రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచింది. స్థానిక టిడిపి కార్యాలయం లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు సమక్షంలో సుందరమ్మ రామన్న చెట్టి (ఎస్.ఆర్.సి) వెల్ఫేర్ ట్రస్ట్ ఛైర్మన్ కమ్ మేనేజింగ్ ట్రస్టీ, చెట్టి అశోక్ చక్రవర్తి, ట్రస్టీ సభ్యులు గ్రేడ్ 2 గెజిటెడ్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం భాదితురాలు మద్దిల రాణి తండ్రి శ్రీనివాస్ కు వైద్యం నిమిత్తం ఈ ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందచేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ ట్రస్ట్ సేవా కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమం చేయడం జరిగిందని, నిరుపేదలకు ట్రస్ట్ అండగా ఉంటుందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చురకల రమణ, కొక్కిరి అప్పన్న, సంజీవ రావు, కాసరపు నాగరాజు, పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల అధికారులను మర్యాద పూర్వకముగా కలిసిన యుటిఎఫ్ గంగవరం మండల శాఖ నాయకులు



గంగవరం:మనం న్యూస్: నవంబర్ 01:గంగవరం మండల నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఇటీవల బదిలీపై వచ్చున రామకృష్ణ ని మరియూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, గంగవరం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రాంబాబు దొర, వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో వీరిరువురిని మర్యాద పూర్వకముగా కలిసి అభినందనలు తెలియజేసారు.

ఈ సందర్బంగా ఎంపీడీఓ మండలము లోని పాఠశాలల స్థితిగతులను, విద్యార్థుల అభ్యసనపై ఆరా తీశారు. పాఠశాలలు మరియూ విద్యార్థులకు సంబంధించి ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా నన్ను సంప్రదించండి అని ప్రతి విద్యార్థికి ఆధార్ నెంబర్ ఉండాలని అలా లేని విద్యార్థుల వివరాలు తనకు అందజేయ్యాలని అన్నారు. అదే విధముగా మండలంలోని మన పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించి వారి పురోభివృద్ధికి దోహదపడాలని, మండలానికి మంచి పేరు తీసుకురావాని అన్నారు, ఉపాధ్యాయులకు నా సంపూర్ణ సహకారం ఉంటుందని తెలియజేసారు. అలాగే గంగవరం కూడా కలిసి యుటిఎఫ్ పక్షాన అభినందనలు తెలియజేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ అన్నా, ఉపాధ్యాయులు అన్నా నాకెంతో అభిమానం అని అంటూ మన మండలంలోని పేద విద్యార్థులకు మంచి బోధన చెయ్యాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఏయస్ఆర్ జిల్లా ట్రెజరర్ కె కృష్ణ , మండల శాఖ గౌరవ అధ్యక్షులు రఘుబాబు దొర, మహిళ అధ్యక్షురాలు రుక్మిణి, ఎఫ్ డబ్ల్యూ ఏ కార్యదర్శి రామకృష్ణ రెడ్డి కోశాధికారి సత్య కిరణ్ రెడ్డి సీనియర్ నాయకులు భాస్కరరావు, సాయిబాబా,వెంకన్న దొర, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పెన్షన్ అందించిన ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం



గంగవరం నవంబర్ 1:మనం న్యూస్ : గంగవరం మండలంలో శుక్రవారం నాడు ఏజెన్సీలోని వివిధ రకాలైన సామాజిక పింఛన్లు లబ్ధిదారులకు ఎక్కడికి అక్కడ అందజేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. శుక్రవారం గంగవరం గ్రామంలో వివిధ రకాలైన సామాజిక పింఛన్లు ప్రాజెక్ట్ అధికారి వారి చేతులు మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలోని మారుమూల గ్రామాలలో సచివాలయాలకు సంబంధించిన సిబ్బందితో వివిధ రకాలైన సామాజిక పింఛన్లు లబ్ధిదారులకు అందించే విధంగా ఎక్కడికక్కడ అధికారులను సిబ్బందిని ఏర్పాటుచేసి శుక్రవారం చాలావరకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సామాజిక పింఛన్లు పంపిణీ చేయడంలో ఎవరైనా అలసత్వం వహించిన ఎడల అటువంటి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం గంగవరం గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఆశ్రమం పాఠశాలలో విద్యతోపాటు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజు మెనూ అమలు చేయాలని ఆయన అన్నారు. విద్యార్థులకు విద్యను అర్థమయ్యే రీతిలో విద్యార్థులకు ఉపాధ్యాయుల బోధించాలని ఆయన అన్నారు. ప్రాజెక్ట్ అధికారి వారు వెంట ఎంపీడీవో రామకృష్ణ, ఉపాధ్యాయు పథకం ఏపీవో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# తెల్లవారుజాము నుండే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి

రాజవొమ్మంగి, నవంబర్ 1 మనం న్యూస్: మండలంలోని శుక్రవారం తెల్లవారుజాము నుండి ఎన్టీఆర్ భరోసా సామాన్య పింఛన్ల పంపిణీ జరిగింది. కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి అవ్వ తాతలకు లబ్ధిదారులకు పింఛన్లు సొమ్ములు అందజేశారు. శరభవరం,కొండపల్లి గ్రామాలలో ఎంపీడీవో యాదగిరేశ్వరరావు ఆకస్మిక తనికి నిర్వహించి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. నవంబర్ నెలకు చెంది ఎన్టీఆర్ భరోసా పింఛన్ దారులు6353 మందికి రూ 2.59 కోట్లు అందజేయడం జరుగుతుందని ఎంపీడీవో యాదగిరేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరేశ్వరరావు, జడ్డంగిఇంజనీరింగ్ అసిస్టెంట్ జీ. తేజశ్రీ,, శరభవరం సచివాలయం సిబ్బంది, జడ్డంగి మాజీ సర్పంచ్ కోపూరి రత్నం, చిన్నమ్ములు ఉన్నారు.



# ఆంధ్రమాతకు హారతి

విశాఖపట్నం నవంబర్ 1 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, తెలుగుదండు ఆధ్వర్యంలో..మద్దిలపాలెం కూడలి, తెలుగుతల్లి విగ్రహం వద్ద "ఆంధ్రమాతకు హారతి" అంటూ వేడుకల్ని నిర్వహించారు. కార్యక్రమంలో.. విద్యార్థులు, భాషాభిమానులు, సాహితీవేత్తలు, కవులు, కళాకారులు పాల్గొని తెలుగుతల్లికి నీరాజనాలు సమర్పించారు. తెలుగుదండు అధ్యక్షుడు పరవస్తు ఫణిశయనసూరి మాట్లాడుతూ..58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలను పణంగా పెట్టి ..పొట్టి శ్రీరాములు గారు ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం సాధించారని , తొలి భాషాప్రయుక్త రాష్ట్రం కూడా మనదేని చెప్పారు. 1956, నవంబరు 1న మన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ గా అవతరించించిందని, నాటి నుంచి అందరు ముఖ్యమంత్రులు..నవంబరు1ని ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా, అధికారికంగా ఘనంగా వేడుకలు నిర్వహించారని, కానీ నేడు చంద్రబాబుగారి ప్రభుత్వం ఏవో దిక్కుతోచని సాకులతో..తెలుగు జాతి భాషా, సంస్కృతులకు సంబంధించిన వేడుకలపై శీతకన్ను వేసింది , కారణం తెలియదంటూ..ఆవేదన వ్యక్తం చేశాడు. ఇటువంటి నిర్లక్ష్యం వల్లనే గత ప్రభుత్వాలు కొన్ని నిందలు మోశాయని తెలియజేశారు. కార్యక్రమంలో.. శివాజీపాలెం పురపాలక శాఖ పాఠశాల విద్యార్థులు, ఉమాగాంధీ, శేఖరమంత్రి ప్రభాకర్, వేదుల కామేశ్వర శర్మ, చిన సూర్యనారాయణ, కొచ్చెర్లకోట సత్యనారాయణ మూర్తి, ఆచార్య ప్రసాద్, పైలా గీతిక, శ్రీధర్, నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ కుటుంబాలకు మౌలిక సదుపాయాలు పునరుద్ధరణ




విశాఖ క్రైమ్ బ్యూరో, నవంబరు1 మనం న్యూస్: పోలీసుల అమరవీరుల వారోత్సవం పురస్కరించుకొని విశాఖపట్నం ఆర్మ్డరిజర్వ్ హెడ్ క్వార్టర్స్ పోలీసు వివిధ కార్యక్రమాలు చేపట్టారు. పోలీస్ సిబ్బంది క్వాటర్స్ లో లీక్ ప్రూఫ్ పెయింటింగ్ చేయించడం, స్ట్రీట్ లైట్లు పునరుద్ధరించడం, నాలుగు ప్లేసుల్లో కరాస, అల్లిపురం, త్రీ టౌన్, చిన్నవాల్టర్, యూజీడి, డ్రైనేజ్ సిస్టం ని ఏర్పాటు చేయడం జరిగింది. సందర్భంగా పోలీస్ కుటుంబ సభ్యులందరూ సీపీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. పోలీస్ స్టాఫ్ అవుట్సోర్సింగ్ నిమిత్తం 3500 మంది హెల్త్ చెకప్ ఎస్పీలకి కూడా చేయడం జరిగింది సుమారుగా 150 మంది పోలీస్ సిబ్బంది వారి కుటుంబాలు అనారోగ్యం బారిన పడిన వారిని వైద్యచికిత్స నిమిత్తం కేజీహెచ్ కి ప్రణాళిక ప్రకారం తరలించడానికి ఏర్పాటు చేశారు. వ్యసనాలకు బానిసలైన సిబ్బంది 10 మందిని గుర్తించి వారిని డి అడిక్షన్ క్యాంప్ నిర్వహించి వాళ్ల కుటుంబాలు ఉపసమనం పొందారు. పోలీస్ సబ్సిడీలో క్యాంటీన్లో ఉన్న వస్తువులు నెల మొదటి పది రోజుల్లో అందుబాటులో ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించి పరిష్కార దిశగా సిబ్బందికి నెల మొత్తం సామానులు అందుబాటులో ఉంచారు. నేర సమీక్ష రోజున ఆ నెలలో పదవి విరమణ చేసిన అధికారులందరికీ వాళ్ల కుటుంబ సభ్యుల సమక్షంలో సిపి చేతుల మీదుగా సన్మానించారు. అదే నెల పోలీస్ సిబ్బంది లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వాళ్లందరికీ రివార్డ్ ఇవ్వడం, పదవి విరమణ చేసిన స్థానంలో అర్హులైన వారిని పదోన్నతులు కల్పించి వాళ్లను కుటుంబ సభ్యుల సమక్షంలో సన్మానించడం గొప్ప విశేషం అని చెప్పొచ్చు. పోలీస్ సిబ్బందికి వాళ్ల కుటుంబాల పెళ్లిళ్లు నిమిత్తం లక్ష విలువగల ఏసీ కళ్యాణ మండపాన్ని 15 వేలకు రెండు ఫ్లోర్లు అందుబాటు లోకి తీసుకువచ్చారు.

ఎప్పటినుంచో పరిష్కారం కానీ పోలీస్ మెన్ వెయిటింగ్ హాల్ని ఏసీగా మార్చి దూర ప్రాంతాలను వచ్చినా పోలీస్ సిబ్బందికి స్వల్పకాల విశ్రాంతి తాత్కాలిక వసతి ఏర్పాటు చేయడం జరిగింది. పోలీస్ అమరవీరుల వారోత్సవం పురస్కరించుకొని నాలుగు చోట్ల ఎంవిఎస్ మూర్తి ఆడిటోరియం జోన్ 1, గాజువాక క్లబ్ జోన్ 2, పోలీస్ కళ్యాణమండపం ట్రాఫిక్ పోలీస్ రిజర్వ్ 200 మంది పైగా రక్తదానం చేశారు. అగర్వాల్ ఐ హాస్పిటల్, ఫోర్ డి ఎస్ డెంటల్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత దంత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. పోలీసుల అమరవీరుల సంస్మరణం పురస్కరించుకొని పోలీస్ ఓపెన్ హౌస్, బ్యారెక్స్ పీఎం పాలెం, ఏసీపి వెస్ట్, గాజువాక, ఆరిలోవ, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లు జరిగాయి. పోలీస్ ఆయుధాలు, భాష్ప వాయువు ఎక్విప్మెంట్, ఎక్స్ప్లోసివ్, నార్కోటిక్ ట్రాకర్,పోలీస్ జాగిలాల శిక్షణ, ఫింగర్ప్రింట్ ఎక్యూప్మెంట్ విద్యార్థులకు వివరించారు. గాంజా ప్యాడ్లర్స్ నిర్మూలన మరింత పకడ్బందీగా అమలు చేయడానికి 8 మేలు జాతి జాగిలాలని శిక్షణ నిమిత్తం మంగళగిరి పంపారు. శిక్షణాంతరం మేలు జాతి జాగిలాలు ద్వారా గంజాయి మీద ఉక్కు పాదం మోపడానికి సిద్ధపడ్డారు. సిపిఎస్ క్యాంటీన్లో 15 నుంచి 30 శాతం రాయితీ పోలీస్ సిబ్బంది కి కల్పించబడింది.

# ఉపాధ్యాయుల పదోన్నతికి కమిటీ ఏర్పాటు

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్

విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో పాడేరు నవంబర్ 1: అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడానికి కమిటీ ఏర్పాటు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ ఆదేశించారు. అర్హతలు ఉండే ఎస్జీటీలకు పదోన్నతులకు ఇవ్వడం లేదని పలువురు ఉపాధ్యాయులు ఫిర్యాదు చేయడంతో ప్రాజెక్ట్ అధికారి సానుకూలంగా స్పందించారు. శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలో సంక్షేమ శాఖ, పలువురు సీనియర్ ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులతో కమిటీ వేసి విచారణ చేసి నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. కమిటీ పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించారు. కమిటీ సమర్పించిన నివేదికను పరిశీలించి అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తామని చెప్పారు.



ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జిత సంచాలకులు ఎల్ రజిని , పలువురు సీనియర్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కార్తీక మాస పూజలకు సిద్ధమైన ఎండ్ల మల్లేశ్వర స్వామి

**మధురవాడ పరిసర ప్రాంతాలలో ఇక్కడ ఒక్కచోటే 108 శివలింగాలు, నాగబంధాలతో పూజలందుకుంటున్న ఎండ్ల మల్లేశ్వర స్వామి**

**భక్తులు నేరుగా పాల్గొని 108 లింగాలకు పూజలు చేసుకునేందుకు ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ**

**కార్తీక మాసం ప్రతిరోజు వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్న ఆలయ కమిటీ**

**భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాం - ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్**

మధురవాడ అక్టోబర్ 01మనం న్యూస్ : జీవీఎంసీ ఆరో వార్డు పరిధి పీఎం పాలెం ఆఖరి బస్టాప్ వద్ద గల శ్రీ షిరిడి పద్మ సాయి ఆలయ ప్రాంగణం నందు కొలువై ఉన్న 108 శివలింగాలు, 108 నాగబంధాలు ఎండ్ల మల్లేశ్వర స్వామి రూపంలో కొలువై ఉన్న శివయ్యకు శనివారం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, తెల్లవారుజాము నుంచే అభిషేక కార్యక్రమాలు, రుద్రాభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ పేర్కొన్నారు. అదేవిధంగా ఐదో తారీఖున నాగుల చవితి పర్వదినం సందర్భంగా 108 జంట నాగులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు,24 వ తేదీన ఆదివారం సాయంకాలం 6 గంటలకు కార్తీక లక్ష దీపోత్సవం జరుగును అని పేర్కొన్నారు.డిసెంబర్ 2 వ తేదీన సోమవారం పోలి పాడ్యమి సందర్భంగా ఉదయం 8:30 గంటలకు శివపార్వతుల్ని గ్రామం ఊరేగింపు అనంతరం 10 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు.కళ్యాణ అనంతరం కార్తీక అన్న సమారాధన కార్యక్రమం జరుగును అని అన్నారు.అలాగే డిసెంబర్ 7 శనివారం సుబ్రహ్మణ్య షష్టి పర్వదిన సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు జంటనాగులకి అభిషేకాలు అనంతరం సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం జరుగునని కనుక భక్తులు పెద్ద సంఖ్యలో కార్తీకమాస పూజా కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆలయ కమిటీ కోరింది.ప్రత్యేకించి ఈ శివాలయం నందు భక్తులు తమ స్వహస్తాలతో శివునికి అభిషేకం చేసుకోవచ్చునని ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ పేర్కొన్నారు.





# మహిళల సంక్షేమానికి పెద్ద పీట

**ఉచిత సిలిండర్లకు ఏటా రూ.2,684 కోట్లు**

**భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**




భీమునిపట్నం, నవంబర్ 1, మనం న్యూస్: మహిళా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, అందులో భాగంగానే దీపం – 2 పథకాన్ని రూపకల్పన చేసిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి, జీవిఎంసీ 2 వ వార్డు వలందపేటలో శుక్రవారం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఆర్థిక దన్ను ఇస్తాయని, దీని కోసం ప్రభుత్వం ఏటా రూ. 2,684 కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచెత్తినప్పటికీ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తోందని తెలిపారు. ఎన్నికల్లో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను నెరవేర్చడంలో భాగంగానే ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులున్నా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు పెన్షన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. చెప్పినట్టుగానే 16,347 పోస్టులలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని తెలిపారు. అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లపై గుంతలు పూడ్చడానికి రూ.868 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. విశాఖను ఐటీ హబ్‌గా చేయడానికి మంత్రి లోకేష్ చేసిన కృషి వల్ల 10 వేల ఉద్యోగావకాశాలు కల్పించే డెవలప్మెంట్ సెంటర్ ను టీసీఎస్ ప్రారంభించనుందన్నారు. ఈ సందర్భంగా పలువురికి ఆయన పెన్షన్లు అందించారు. కార్యక్రమంలో జెడ్.సి. ప్రేమ ప్రసన్న వాణి, కూటమి నాయకులు కోరాడ రాజబాబు, పంచకర్ల సందీప్, కె.రామానాయుడు, గాదు చిన్ని కుమారి లక్ష్మి, గంటా నూకరాజు, శాఖారి శ్రీనివాస్, మొల్లి లక్ష్మణరావు, తాట్రాజు అప్పారావు, అక్కరమాని వెంకట్రావు,వి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పల్లా చొరవతో రుషికొండ సందర్శకులకు మరో ప్రవేశ సదుపాయం

**రెండో మార్గం తెరిచేందుకు పల్లా సూచనతో అంగీకరించిన నగర సిపి.**



విశాఖపట్నం, నవంబర్ 1 మనం న్యూస్: గత ప్రభుత్వ హయాంలో పర్యాటక శాఖ భవనాలను విలాసవంతమైన రాజభవనాలుగా నిర్మించి సాధారణ పర్యాటకుల మార్గాన్ని మూసేసిన గత పాలకుల తప్పుల దిద్దుబాటు కు కూటమి ప్రభుత్వ హయాంలో చర్యలు ఒక్కొక్కటిగా అమలు అవుతున్నాయి. విశాఖలో రుషికొండ బీచ్ ను సందర్శించే వారికి గతంలో రెండు మార్గాలు ఉండేవి. వైసిపి హయాంలో రుషికొండ విలాసవంతమైన భవనాలను నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం, దాని వివరాలు ఎక్కడ బయటకు పొక్కుతాయో అన్న అనుమానంతో అసలు ఆప్రాంతాన్నంటిని అప్రకటిత నిషిద్ధ స్థలంగా మార్చేశారు. ప్రత్యేకంగా ఒక పోలీసు అవుట్ పోస్ట్ పెట్టి ఏకంగా ఆ పరిసరాలల్లో రాకపోకలు సాధారణ ప్రజానీకానికి నిలిపేశారు. ఫలితంగా రుషికొండ బీచ్ కి కేవలం ఒకమార్గం మాత్రం పరిమితం అయింది. సందర్శకులకు ఈ మార్గమే రాకపోకలకు ఇరుకుగా తయారైంది. దీనిపై ప్రజల నుంచి విజ్ఞప్తులు పలు రావడంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చితో ప్రత్యేకంగా దీనిపై చర్చించారు. గతంలో మాదిరిగానే ఉన్న మార్గాన్ని సందర్శకులకోసం తెరవాలని కోరారు. అక్కడ ఉన్న పోలీసు అవుట్ పోస్ట్ అనవసరమని, పోలీసు నిఘా కొనసాగితే సరిపోతుందని చెప్పారు. దీనికి అంగీకరించిన నగర పోలీసు కమిషనర్ బాగ్చి రెండో మార్గాన్ని తెరిచేందుకు చర్యలు చేపడతామన్నారు. ఎట్టకేలకు పల్లా శ్రీనివాసరావు చొరవతో రుషికొండకు రెండు మార్గం సందర్శకులకు అందుబాటులోకి వస్తోంది.




# ప్రైవేట్ స్కూల్ బస్సులు వేగాన్ని ఆపే వారే లేరా?

విశాఖపట్నం నవంబర్ 1 మనం న్యూస్: విశాఖపట్నం లలితా నగర్ సమీపంలో ఇరుకు రోడ్లు మధ్య కీస్టోన్ ఇంగ్లీష్ మీడియం స్కూలు మినీ బస్సు అదుపుతప్పిన వేగాన్ని స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. విద్యార్థులతో నిండి ఉన్న మినీ బస్సు ఇరికి సందుల్లో అతి వేగంగా రావడమే కాకుండా ట్రాఫిక్ కూడా ప్రతిరోజు స్పందించిపోతుంది. సాయంత్రం ఇదే పరిస్థితి నెలకొనడంతో ఈ ప్రాంతీయులు స్కూల్ యాజమాన్యానికి ఫిర్యాదు చేసేందుకు పెద్దమవుతున్నారు. ఇరుకు సందుల్లో స్కూలు బస్సు రావడం అనేది చుట్టుపక్క స్థానికులు దీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్టీవో అధికారులు చర్యలు చేపట్టాలని ప్రాంతీయులు కోరుతున్నారు. స్కూలు యాజమాన్యం పై దీని మీద చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుకుంటున్నారు.

# బాల్య వివాహాలు జరిపితే చర్యలు తప్పవు

**అవగాహన కార్యక్రమంలో స్పష్టత.**

**ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.సూర్యలక్ష్మి**

అనంతగిరి,నవంబర్1(మనంన్యూస్): బాల్య వివాహాలు జరిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.సూర్యలక్ష్మి తెలిపారు.మండలంలో చిలకలగెడ్డ గ్రామ సచివాలయం కార్యాలయంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సంతోషికుమారి ఆధ్వర్యంలో జరిగిన బాల్య వివాహల నిర్మూలన అవగాహన సమావేశంలో ఐసిడిఎస్ పిడిసూర్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ18 సంవత్సరాలు నిండకుండా ఎవరైనా బాలికలకు పెళ్లి చేస్తే చట్టపరంగా శిక్షించబడతారని తెలిపారు.అన్ని పాఠశాలల్లో, గ్రామాల్లో బాల్యవివాహాల నిర్మూలన కొరకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే సంబంధిత అంగన్వాడీ కార్యకర్తలు,సచివాలయం కార్యదర్శి మహిళా పోలీస్ సంబంధిత కమిటీ ద్వారా పోలీస్ స్టేషన్కుసమాచారం ఇవ్వాలన్నారు.అలాగే టోల్ ఫ్రీ నెంబరు109, 100,1098కు ఫోన్ చేసి సమాచారం తెలపాలన్నారు.

అనంతరం బాల్య వివాహల నిర్మూలన కార్యక్రమ ప్రచార పోస్టర్లను మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పిడి ఆమె చేతుల మీదుగా విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సీడీపీవో సిహెచ్ సంతోషి కుమారి, సర్పంచ్ మజ్జి అప్పారావు, సూపర్వైజర్ శాంతి ప్రియ, పంచాయతీ కార్యదర్శి లావణ్య, అంగన్వాడీ కార్యకర్త పార్వతి,బాల్య వివాహ నిరోధక కమిటీ సభ్యులు,కిషోర్ బాలికలు,పంచాయితీ ప్రజలు పాల్గొన్నారు.




# పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**త్రాగునీటి, డ్రైనేజ్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్తులు**

విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో, నవంబర్ 1 మనం న్యూస్ విజయనగరం జిల్లా గంట్యాడ మండలం "నరవ" గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు వృద్ధాప్య పెన్షన్ ఇచ్చి పెన్షన్ల పంపిణీని మంత్రి ప్రారంభించారు. గ్రామంలో త్రాగునీటి, డ్రైనేజ్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు రావడంతో సానుకూలంగా స్పందించారు. త్వరలోనే గ్రామంలో, త్రాగునీటి సమస్యను, మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగు పరుస్తామని హామీ ఇచ్చారు. నరేగా, ఇతర నిధుల ద్వారా పనులు శాంక్షన్ చేసి పనులు ప్రారంభించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.



# ఎంవిపి క్రైమ్ ఎస్.ఐ సస్పెండ్

విశాఖ క్రైమ్ బ్యూరో, నవంబర్ 1 మనం న్యూస్: విశాఖ ఎం.వి.పి క్రైం పోలీసు స్టేషన్ పరిధి లో జరిగిన ఒక సంఘటనలో క్రైమ్ ఎస్.ఐ ని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి సస్పెండ్ చేశారు. సంఘటన పై నగర క్రైం ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపి ఎం.వి.పి క్రైం పోలీసు స్టేషన్ డి.ఎస్.ఐ ఎన్. జగదీష్ ని తక్షణ మే విధుల నుండి సస్పెండ్ చేసి, శాఖాపరమైన చర్యల నిమిత్తం మేజర్ పి.ఆర్ కు ఆదేశాలు జారీ చేయడం జరిగినది. అదే విధముగా సదరు సంఘటనపై ద్వారకా క్రైమ్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ డి.బంగారు పాప కి కూడా శాఖాపరమైన చర్యల నిమిత్తం మేజర్ పి.ఆర్ కు ఆదేశాలను జారీ చేయడం జరిగినది. నగర ప్రజలు ఎటువంటి ఫిర్యాదులకైనా సిపి ఇచ్చిన 7995095799 నంబరుకు తెలియజేయమని తెలిపారు, బాధితుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందనీ సిపి తెలియజేశారు.

# రాజీవ్ నగర్ కాలనీ సమస్యలను హెూంమంత్రికి తెలిపిన కాలనీవాసులు



నక్కపల్లి నవంబర్ 1 మనం న్యూస్: నక్కపల్లి మండలం నక్కపల్లి పట్టణంలోని రాజీవ్ కాలనీలో ఉన్న సమస్యలను హెూం మంత్రి అనిత సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీ వచ్చి సుమారు 20 సంవత్సరాలు కావస్తున్న ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నదని ఇప్పుడైనా ప్రత్యేక దృష్టి పెట్టి మా కాలనీ అభివృద్ధి కోరారు. గతంలో వేసినటువంటి రోడ్లు, బోర్లు గత కూటమి ప్రభుత్వంలోనే వేసినవి మళ్లీ ప్రభుత్వ ఏర్పడిన తర్వాత మొదటిసారిగా హెూంమంత్రి అనిత గారిని రాజీవ్ నగర్ కాలనీ వాసులు అందరూ కలిసి రోడ్లు డ్రైన్లు వేయమని కోరారు. వెంటనే హెూం మంత్రి స్పందించి స్థానిక ఎంపీడీవోను సమస్య పరిష్కారానికి ఎస్టిమేట్ వేసి త్వరలో అంద జేయమని ఆదేశించారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నాయకులు దేవవరపు దొర తిరునగిరి సత్య, కోనేటి సురేంద్ర కర్రీ నాథు నడిగట్ల అప్పన్న యర్రంసెట్టి శ్రీనివాసు ప్రగడ బెన్నారావు, దవరసింగి ధర్మయ్య, అచ్చన్న, కాసూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి 41 రోజులు మహా నారాయణ సేవ

## ప్రారంభించనున్న ఎమ్మెల్యే గంటా



భీమునిపట్నం, నవంబర్ 1, మనం న్యూస్: మండలం లోని లక్ష్మీపురం గ్రామంలో శ్రీ అయ్యప్ప సేవా పీఠం లో నవంబర్ 2 నుండి డిశంబర్ 12 వరకు 41 రోజుల పాటు భక్తులకు ధాతల సహకారంతో మహా నారాయణ సేవ జరుగుతుందని సేవా పీఠం ధర్మకర్త, గురు స్వామి గాదు తాతి నాయుడు తెలియచేసారు. మొదటి రోజు నారాయణ సేవ కార్యక్రమాన్ని నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభిస్తారని అన్నారు. సుమారు ఎనిమిది ఏళ్లుగా ఈ నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, చుట్టుప్రక్కల గ్రామాలు లక్ష్మీపురం, మజ్జివలస, సింగమబంధ, నారాయణరాజు పేట, రేవిడి, మజ్జిపేట, తాటితూరు తదితర గ్రామాల్లో గల వందలాదిమంది అయ్యప్ప స్వామి భక్తులకు, భవానీ, శివ, గోవింద మాలాధారణ భక్తులకు పవిత్రమైన వాతావరణం లో ప్రత్యేకంగా వంటకాలను తయారు చేయిస్తూ ప్రతిరోజూ మధ్యాహ్నం వందలాది మందికి అందిస్తున్నామని అన్నారు. కావున మాలధారణ భక్తులు ఈ కార్యక్రమం లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# తెలుగు దేశం సభ్యత్వ నమోదులో కింతాడ ఫస్ట్




కె. కోటపాడు, నవంబర్ 1: రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాడుగుల నియోజవర్గంలో కింతాడ పంచాయతీ అత్యధిక సభ్యత్వ నమోదు జరిగింది. యువకుడు విద్యావంతుడు పార్టీ సీనియర్ నాయకుడైన మాజీ సర్పంచ్ బండారు నరసింహనాయుడు ఆధ్వర్యంలో ఉప్పెన ల సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీకి చెందిన యువకులు పాల్గొని కార్యక్రమం విజయవంతం కావటానికి తమ సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బండా నరసింహనాయుడు మాట్లాడుతూ టిడిపి యువ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు గారి ఆదేశాల మేరకు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం కింతాడ పంచాయతీలో గత మూడు రోజుల నుంచి చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఉత్సాహంగా తమ సభ్యత్వ నమోదు ను చేయించుకుంటున్నారన్నారు.

పార్టీ కోసం కష్టపడిన పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు త్వరలో వస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# ఉపమాక వెంకన్న స్వామిని కుటుంబ సమేతంగా దర్శించికున్న హెూం మంత్రి వంగలపూడి అనిత

## ఆలయ మర్యాదలతో మంత్రికి స్వాగతం పలికిన దేవస్థానం అధికారులు, అర్చకులు

నక్కపల్లి నవంబర్ 1 మనం న్యూస్: ఉప్మాక వెంకటేశ్వర స్వామిని శుక్రవారం హెూం మంత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మర్యాదతో ఆమెకు స్వాగతం పలికారు. తొలుత ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి,అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మంత్రికి ఆశీర్వచనం చేసి,స్వామివారి తీర్థ, ప్రసాదాలు అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోదండ రామాలయం వద్ద ఘనంగా దీపావళి వేడుకల



రంపచోడవరం, నవంబర్ 1 మనం న్యూస్: రంపచోడవరం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు లో శ్రీ కోదండ రామాలయం ,ఆలయ ప్రాంగణంలో గురువారం రాత్రి విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి అన్నవరెడ్డి కృష్ణ కిషోర్ కుటుంబ సమేతంగా లక్ష్మీ పూజ అనంతరం దీపాలు వెలిగించి, టపాసులు, క్రాకర్స్ కాల్చి సంబరాలు జరిపారు ఈ.. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రఖండ సత్సంగ ప్రముఖ్ నల్లమిల్లి వేంకట రామారెడ్డి, కార్యవర్గ సభ్యులు,పుష్కరం మరియు శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటీ పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములు శివ స్వాములకు 10వ రోజు అన్నదాన కార్యక్రమం

## గురుస్వామి దాతారం మురళీకృష్ణ



నక్కపల్లి, ఆగస్టు 31 మనం న్యూస్: ఉద్దండ పురం గ్రామంలో అయ్యప్ప స్వాములకు శివ స్వాములకు 10వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన గురు స్వామి అయ్యప్ప భక్తుడు దాతారం మురళీకృష్ణ , కుమారుడు వెంకట హేమంత్ జన్మదినోత్సవ సందర్భంగా, అయ్యప్ప మాలధారణ వేసిన స్వాములకు శివ స్వాములకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సేవ సంఘ సభ్యులు మురళి కృష్ణ కుటుంబ సభ్యులకు శాలువా కప్పి సత్కరించి హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారిని వారి కుటుంబాన్ని వారి వ్యాపారాన్ని అష్టైశ్వర్యాలు ఇచ్చి ఎల్లవేళలా చల్లగా కాపాడాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో, గురుస్వామి వీరాంరెడ్డి రమేష్, అప్పారావు మాస్టర్, తదితర స్వాములు పాల్గొన్నారు

# అనుమతి తప్పనిసరిగా పొందాలి

అరకు లోయ నవంబరు 1 మనం న్యూస్ :- స్థానిక మండల పరిధిలో క్యాంప్ టెంటు పెట్టే నిర్వాహకులు తప్పనిసరిగా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని స్థానిక ఎంపీడీవో లోవరాజు చెప్పారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పోలీస్, ఫైర్ శాఖ ,ఎలక్ట్రికల్ శాఖ రెవెన్యూ శాఖలో నుండి ఎన్ఓసి తీసుకుని నిర్ధారించిన రుసుము చెల్లించాలన్నారు. టెంటు క్యాంప్ ప్లేస్ లో పారిశుధ్యం, మంచినీరు, మరుగుదొడ్లుకు తగ్గిన ఏర్పాట్లు చేసి, సందర్శించిన టూరిస్ట్ యొక్క రిజిస్ట్రేషన్ మెయింటెనెన్స్ కచ్చితంగా పాటిస్తూ ఆధార్ కార్డు నమోదు చేసుకోవాలని ఆయన చెప్పారు.